

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

# రాజకీయాలకే కలంకం రాజగోపాల్‌రెడ్డి

- ఉద్యమకారులను అవమానించే రీతిలో ఆయన వ్యాఖ్యలు
- మంత్రి జగదీశ్‌రెడ్డి, దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతిభ్రమించి మాట్లాడుతుండు
- ప్రెస్‌మీట్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

సూర్యాపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిందన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో కౌంట్‌లెస్ అని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ అన్నారు. ఇటీవలి కోమటిరెడ్డి బ్రదర్స్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెరుకు సుధాకర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కోమటిరెడ్డి బ్రదర్స్ జీవితమంతా బ్రోకర్, జోకర్ పనులే చేశారని, వారి వల్ల రాజకీయాలకే కలంకం వస్తుందని తెలిపారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమైనా నకిరేకల్, సూర్యాపేట, తుంగతుర్తిలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిన భాష, ప్రవర్తించిన తీరు అత్యంత అసహ్యాకరంగా ఉందన్నారు. దళిత ఎమ్మెల్యేను పట్టుకొని పెండ పిసికే వాడని హేళన చేసిన రాజగోపాల్‌రెడ్డి పీకలు నొక్కే వాడికి మద్దతు ఇస్తుండడం మరింత దారుణమన్నారు. మునుగోడులో ఉప ఎన్నిక తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అధఃపాతాలానికి తొక్కాలని చూసిన రాజగోపాల్‌రెడ్డి పక్కా కమర్షియల్ లీడర్ అని తెలిపారు. దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఉద్యమకారుడు మంత్రి జగదీశ్‌రెడ్డిపై రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. నల్లగొండ జిల్లా ఉద్యమ స్ఫూర్తిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజశేఖర్‌రెడ్డి పాద సేవలో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఉద్యమ నాయకుడు, మంత్రి జగదీశ్‌రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేసిన సత్తా ఉన్న నాయకుడు జగదీశ్‌రెడ్డి అని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాకనీయమంటున్న రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీ ఆయన జాగీర్ కాదన్న విషయం గుర్తించాలన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో శాసన సభ టికెట్లు ఇస్తామని కోట్లు దండుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన షాక్‌కు మతి భ్రమించిన రాజగోపాల్‌రెడ్డి పిచ్చి వాడిలా రోడ్లపై తిరుగుతున్నడని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి లాంటి పనికిరాని వాడితో చర్చలు జరిపే స్థాయి తమది కాదన్నారు. రమేశ్‌రెడ్డికి వయసు అయిపోలేదన్న రాజగోపాల్‌రెడ్డి ఆయనకు ఏమంత వయసు అయిపోయిందని బీజేపీని వీడిండని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన రాజగోపాల్‌రెడ్డిని ఓడించడానికి ఇన్‌చార్జిగా పని చేసిన దామోదర్‌రెడ్డిని ఇప్పుడు పక్కన తిప్పుకోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్‌ను ఎందుకు దించాలో చెప్పే దమ్ము కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా ఉందా అంటూ సవాల్ విసిరారు. ప్రత్యామ్నాయం చూపించాలనుకునే కాంగ్రెస్ నాయకులు ముందు వారి ఎజెండా ఎందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కి ఓబీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గు చేటని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాము పోటీ చేసిన చోట గెలవలేని కోమటిరెడ్డి బ్రదర్స్ ఇంకొకరిని ఎలా గెలిపిస్తారని ఎద్దేవా చేశారు. వీరేశాన్ని వీరుడు అన్న రాజగోపాల్‌రెడ్డి అదే వీరేశం హంతకుడు అన్నది నిజమో కాదో చెప్పాలన్నారు. హంతకుడిని వీరుడన్న రాజగోపాల్‌రెడ్డి, కోదండరామ్ సిగ్గు పడాలన్నారు. పిచ్చి రాజగోపాల్‌రెడ్డి గురించి ఆయన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లంల గ్రామస్తులకే బాగా తెలుసన్నారు. చిన్నతనంలో బస్సుపై రాళ్లు వేసి అద్దాలు ధ్వంసం అయితే సంతోషపడే మానసిక రోగి రాజగోపాల్‌రెడ్డి అని ఆ విషయం వారి ఊరిలో ఎవరిని అడిగినా చెప్తారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇప్పటికైనా జాగిర్దార్ రాజకీయాలను బంద్ చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రామ్మూర్తియాదవ్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాలసైదులుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ పాల్గొన్నారు.

# 20న లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్‌లో ఏర్పాట్లు పరిశీలన



నకిరేకల్‌లోని మూసీరోడ్డులో సీఎం ప్రజా ఆశీర్వాద సభ స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, నవంబర్ 18: నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ఈ నెల 20న లక్ష మందితో సీఎం ఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని మూసీరోడ్డులో నిర్వహించనున్న సీఎం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను శనివారం వారు పరిశీలించి మాట్లాడారు. సభకు తరలివచ్చే ప్రజలకు, బీఆర్‌ఎస్ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభకు కావాల్సిన సామగ్రి ఇప్పటికే వాహనాలలో వచ్చిందన్నారు. హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయన్నారు. సీఎం సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. కట్టంగూర్ జడ్పీటీసీ తరాల బలరాం, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాసీం ఖాన్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, దైద పరమేశ్, రాచకొండ శ్రవణ్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే రైతుల సంక్షేమం



బ్రాహ్మణ వెల్లెంలలో ప్రచారం చేస్తున్న రైతుబంధు మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి



కట్టంగూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న చిరుమర్తి లింగయ్య కూతురు మానస

నార్కట్‌పల్లి, నవంబర్ 18: బీఆర్‌ఎస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యమని రైతు బంధు మండల కన్వీనర్ యానాల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కుమారుడు మనోజ్ కుమార్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి ఇంటింటికీ సంక్షేమం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మండలంలోని అన్ని గ్రామాలు ఇప్పటి వరకు అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయంటే అది కేవలం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వల్లనే సాధ్యమైందన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. ఆయనవెంట ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, కార్యకర్తలు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపి చిరుమర్తిని గెలిపిద్దాం

నకిరేకల్: బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపిద్దామని నకిరేకల్ పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గోరెంకలపల్లి గ్రామంలో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సర్పంచి శెట్టిపల్లి జానయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జానయ్య, నాయకులు రామచంద్రులు, మల్లయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి కుమార్తె ప్రచారం

కట్టంగూర్ : నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మద్దతుగా ఆయన కూతురు మానస శనివారం కట్టంగూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, కట్టంగూర్ టౌన్ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, నాయకులు మేకల రమేశ్, నోముల వెంకటేశ్వర్లు, మేడి వెంకన్న, రెడ్డిపల్లి మనోహర్, దాసరి ప్రవీణ్, పొడిచేటి సైదులు, పులిగిల్ల వెంకన్న, గడపాక కన్నయ్య, మేకల శివ, పోగుల సాయి, అయితగోని సునీత, అంతటి నాగమణి, జిల్లా యాదయ్య పాల్గొన్నారు.

## పాలెం గ్రామంలో...

మండలంలోని పాలెంలో సర్పంచ్ ఏకుల కవితా విజయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభుయడు ఖాసీంఖాన్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ నాగేల్లి వెంకటయ్య, సీనియర్ నాయకులు నోముల పాండు, వెంకన్న, బద్రి, అంజయ్య పాల్గొన్నారు.



నకిరేకల్ :గోరెంకలపల్లి గ్రామంలో చికెన్ కొడుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి

- బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, నవంబర్ 18: నియోజక వర్గంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగా లంటే బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ కోరారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 2, 3, 11, 12 వార్డులలో నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పస్నూరి యు గేందర్‌రెడ్డి, ఎలిమినేటి సాయి, కొడిదాల వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, ముశిని శేఖర్‌యాదవ్, శ్రీను, వస్కుల కాశయ్య, బావండ్ల దుర్గయ్య, తోటపల్లి శ్రీను, అందుగుల వెంకటేశ్, వస్కుల కృష్ణయ్య, వస్కుల వెంకటయ్య, కళమ్మ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, నాయకులు

# ఎమ్మెల్యే చిరమర్తిని ఇబ్బంది పెట్టడం సరికాదు: వైస్ ఎంపీపీ కోటిరెడ్డి

కట్టంగూర్, నవంబర్ 18 : దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అహంకార పూరితంగా అసభ్యంగా మాట్లాడడం సరికాదని కట్టంగూర్ వైస్ ఎంపీపీ కోటిరెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు లింగయ్యపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్నికుట్రలు చేసినా గెలుపు లింగయ్యదే అన్నారు. పామనుగుండ్ల సర్పంచ్ వడ్డె సైద్దిరెడ్డి పరడ ఎంపీటీసీ ఎడ్ల పురషోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె సైదిరెడ్డి, నంద్యాల నర్సిరెడ్డి, అలుగుబెల్లి రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

- బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున

నల్లగొండ రూరల్, నవంబర్ 18 : ఈ నెల 20న నల్లగొండలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటువేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులు క్రాంతి, సిరిగిరి సురేశ్ రెడ్డి, సుందర్ నాయక్, గంట కిరణ్, దినేశ్, గణేశ్, చింతకాయల శివ, నరేశ్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున